
# విశాలహృదయాలు



విజయరాఘవులు అడుగుల సవ్వడి విని తలెత్తి చూశాడు. రామలక్ష్మి గొడుగు చిలక్కొయ్యకు తగిలించి తిన్నగా భర్త దగ్గరకు వచ్చింది. భార్యను చూచి విజయరాఘవులు చిరునవ్వు నవ్వాడు. రామలక్ష్మి బదులు నవ్వలేదు. ఆమె కళ్ళనిండా బాష్పకణాలు నిలిచి యేక్షణాన్నయినా క్రిందికి జారే వాటిలాగున్నవి. ఉద్రేక, పుద్వేగాల్ని ఆపుకునే ప్రయత్నంలో ఆమె మునుపంటితో క్రింది పెదవిని కొరుక్కుంటోంది. ఆమెలో ఆనందము, ఆతురత, కృతజ్ఞతా భావాలు సమపాళ్లలో మేళవించబడినట్లున్నవి.

రామలక్ష్మి వంక పరకాయించి చూచిన విజయరాఘవులు విభ్రాంతితో "సీతా! ఏమైంది ?" లాలనగా ప్రశ్నించాడు ఆమె చుబుకాన్ని స్పృశిస్తూ. నిండుకుండలాంటి మేఘశకలానికి చల్లని గాలి సోకినట్టయింది. విజయరాఘవుల ఆప్యాయతతోటి ఆ పలకరింపు! ఆమె కళ్ళనుండి అశ్రువులు జలజలా రాలాయి. జాకెట్ జేబులోంచి యేడు పది రూపాయల కాగితాలు తీసి భక్తి పురస్సరంగా భర్త చేతిలో వుంచబోయిందామె.

విజయరాఘవులు కలకల నవ్వి "ఏమిటిది! నేడు మొదటి తేదీ గదా! రాణీగారి మొట్ట మొదటి స్వార్జితమన్న మాట. ఉంచు. నాచేత యెందుకు ?" అన్నాడు.

బి. నాదముని రాజు

రామలక్ష్మి గొంతు నిండుగా కన్నీళ్ళున్నట్లు న్నది. గద్గద స్వరంతో అంది. "మూడు వందల కి జీతాలిచ్చారు. ఆ డబ్బు చూస్తూనే నాజీవిత మంతా గుర్తుకొచ్చింది. పద్మవాసంలో నుంచి పరిశీలనాదృష్టితో గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటుంటే మీ విశాల హృదయం అర్థమైంది" ఆమె కంఠం రుద్ధమయింది. విజయరాఘవులు కుర్చీమీద నుంచి లేచాడు. దగ్గరగా వచ్చి ఆమె కురుల్ని సవరిస్తూ "సీతా! యేమిటీ పిచ్చి! మంచి లని తోచిన దాన్ని కర్తవ్యంగా భావించుకొని నిర్వర్తించాను. అంతే! ఇందులో గొప్పతన మేముంది ? పోతే, నీ మేనరికమనే గొప్పగా చెప్పుకోవలసింది" అన్నాడు.

"మీ పొగడ్తలతో నన్నింకా వుక్కిరి బిక్కిరి చేయబోకండి! నారక్షణ భారాన్ని మీరు వహించకపోయే వుంటే యీపాటికల్లా నేనో మురికి కూపంలో క్షుద్ర జీవితాన్నిసాగించవలసి వుండేది. నా పద్దెనిమిదేళ్లలో జీవితాన్ని గురించి వాస్తవికంగా ఆలోచించిందీనాడే. మీరు..." ఆమె మరి మాట్లాడలేక అతని గుండెలమీద మోమునుంచి వెక్కి వెక్కి యేడ్చింది. అతని కళ్ళు కూడ ఆర్ద్రములయ్యాయి. ఆమె చెక్కుటద్దాల్ని మెల్లగా స్పృశిస్తూ అన్నాడు. "సీతా! ఒక సంగతి చెబుతున్నా గుర్తుంచుకో! నీ జీవితాన్ని వుద్ధరించిన వాడిలా నన్ను మాటి మాటికి పొగడబోకు! అసలా విషయాన్ని మనసునుంచి వైదొలగజేసుకో. అలా కాకపోతే మనిద్దరి మధ్యా సున్నితమైన వైరుధ్యాలు యేర్పడే ప్రమాదముంది. నాయెడ నీకుండ వలసింది ప్రేమగాని కృతజ్ఞత గాదు. ఆప్యాయతేగాని విశ్వాసం గాదు. ఊలా నీవు ఇన్‌ఫీరియారిటీ ఫీలవుతే మన దాంపత్య జీవితంలోని మాధుర్యమే సమూలంగా నాశనమవుతుంది.

విజయరాఘవుల పలుకులు రామలక్ష్మిలో అతనిపై గౌరవ భావం మరింత యినుమడించేలా చేశాయి.

అంతలోనే నీళ్ల బిందెతో సావిత్రమ్మ యింటిలో ప్రవేశించటమూ, దంపతులిద్దరూ తమ సంభాషణను ముగించి యెవరి పనిలో వారు లీనం కావటం జరిగింది.

(2)

ప్రొద్దుటూరులో మార్వాడీ కొట్లో లెక్కలు వ్రాసే వెంకటముని జీతం నలభై రూపాయలు. ఉదయం ఆరింటి నుంచి రాత్రి తొమ్మిదింటి వరకు మాత్రమే పని! గుమాస్తాయని పేరే గాని శేట్‌గారింటి పనులు కూడ అప్పుడప్పుడు చేయవలసి వస్తుంది. వెంకటముని తన యిరవైయిదో యేట నెలకు మూడు రూపాయల జీతంతో శేట్‌గారి కొట్లో చేరాడు. పాతికేళ్ళ తర్వాతి కల్లా జీతం నలభై రూపాయలయింది. ఒంటరి గాడు. అతనికి ప్రపంచమంటే యేమిటో యెరుగని నాడే తల్లి దండ్రులను పోగొట్టుకున్నాడు. జీవితమంటే వెంకటమునికి తెలిసింది తల్లా తినటం — పనిచేయటం — పని చేసే యప్పుడు తోటి గుమాస్తా నరహరితో ఛలోక్తులు విసరటం — తన క్రింద పనిచేసే యిద్దరు కుర్రాళ్లను దండించటం — అంతే! చాలమంది సామాన్య ప్రజల్లాగే అతని జీవిత పరిధి కూడ చాల చిన్నది!

"ఎద్దు లాగున్నావు! నాల్గుడబ్బులు వెనుకేసుకొని ఒక యింటాడివి కాకూడదూ!" అని యెవరైనా అంటే కలకలా నవ్వి "ఆ బాదరబందీ అంతా యెందుకు సామీ! జరిగేది జరిగిపోనీ! నాజీవితానికి నేనే రాజును! ఏం!" అనేవాడు నలుగైదుగురు ఆడబిడ్డల తండ్రులతన్ని హెచ్చరించి కూడ లాభం లేకపోయింది.

శేట్‌గారి కొట్లో పెద్ద గుమాస్తా నరహరి. నలభై యేళ్లనుంచి శేట్‌గారి దగ్గరే పనిచేస్తున్నాడు. ఈ నాలుగు దశాబ్దాల్లోనూ శేట్‌గారి ఆస్తి వేల సంఖ్యలో నుంచి లక్షల్లోకి మారింది. నరహరి ఆరుగురి సంతానంతో, అరవై రూపాయల జీతంతో చేయూట్లో అప్పులతో బ్రతుకుతున్నాడు. వృద్ధుడు చాల నెమ్మదైనవాడు. వెంకటముని పని నేర్చుకుంది నరహరి దగ్గరే. అందుకే అతడికి నరహరంటే అమిత గౌరవ భావం. అడపా, తడపా చిల్లర ఖర్చులకైనా కలిసి వస్తుందని వృద్ధునికేమైనా డబ్బు యివ్వాలని చూస్తాడు. కాని అభిమాన ధనుడైన నరహరి సున్నితంగా నిరాకరిస్తాడు. ఒక రోజు లెక్కలు వ్రాస్తున్న వాడల్లా వెంకటముని వళ్లంతా పులకరించినట్లయి కష్టసాధ్యంమీద బయటకు వెళ్లి వమనం చేసుకున్నాడు. అది చూచిన నరహరి కళవళపడ్డాడు. 'దుక్కలాగున్న యీ పిల్లవాడికి జబ్బు చేయటం యిదే ప్రథమం' అనుకుంటూ పుక్కిలించమని నీళ్లిచ్చి, నొసలు పట్టుకొని చూచాడు. వెంకటముని నొసలు వేడి పెనం లాగుంది. విపరీతంగా జ్వరం వచ్చింది. అప్పుడే అతన్ని తన యింటికి తీసుకు పొయ్యేందుకు నరహరి ప్రయత్నించినా వెంకటముని నీరసంగా నవ్వి "పైత్యం ప్రకోపించింది. ఇక్కడే రెండుగంటలు విశ్రాంతి తీసుకుంటే చాలు! అదే నయమవుతుంది" అన్నాడు. కాని సాయంకాలానికల్లా వెంకటమునికి జ్వర తీవ్రత యెక్కువైంది. పరాకుగా యేదేదో మాట్లాడటం కూడ జరిగింది. జట్కాబండిలో వళ్లు తెలియని వెంకటమునిని పరుండ బెట్టుకొని నరహరి తన యింటికి తీసుకెళ్లాడు. చిన్న గుమాస్తా అనారోగ్యం, పెద్ద గుమాస్తా పని విడిచి అతన్ని ఆదరించేందుకు పూనుకోవటం చూచి విసుగు పొందుతూ "నర్‌హర్‌జీ! పనంతా ఖరాబవుతోంది. వేగమే యింటి దగ్గ విడిచేసి రావాలి" అన్నారు సేట్‌గారు, అక్కడికేంతో తనో వుదారపురుషుణ్ని అనుకుంటూ తానే భావించుకుంటూ.

నరహరి భార్య ఆరుమంది బిడ్డల్ని కని రెండేళ్ళ మంచంలో గడిపి క్రితం సంవత్సరమే మరణించింది. సావిత్రి పెద్దబిడ్డ! వయసు పదహారేళ్ళు. పన్నెండేళ్ల పిల్లాడు ఒకడు, మరి నలుగురు చిన్నపిల్లలూ—యిదీ వారికుటుంబం.

"అమ్మా! ఈ అబ్బాయిని చూడు. కొంచెం నీలగిరి తైలంవేసి తల,వళ్ళు కాపు చేయి. మెలకువ వస్తే కొంచెంగా గంజి కాచివ్వు. నేను త్వరగా వస్తాను." అంటూ నరహరి వంటిమీద స్పృహలేని వెంకటమునిని కూతురుకప్పగించి గబగబ కొట్టుకెళ్లాడు.

అయిదారు రోజులు వెంకటముని జ్వరంతో బాధపడ్డాడు. పిల్లల్ని ఒకవేపు సముదాయించుకుంటూనే సావిత్రి అతనికెంతో సేవచేసేది. జ్వరం బాగయిన తర్వాత మరినాల్గు రోజులింటి వద్దనే వుండి పథ్యం తీసుకోమని నరహరిచెప్పాడు. తర్వాత వారంరోజులకు వెంకటముని మామూలు మనిషయ్యాడు. ఆవారం రోజుల్లోను వెంకటముని మనస్తత్వంలో యెంతో మార్పు వచ్చింది. తన ఒంటరి జీవితం నిస్సారమైందనీ, కష్టసుఖాల్లో తోడునీడ లేకుండా గడపవలసిరావటం కూడ ఒకవిధమైన మనోక్లేశానికి కారణభూతమనీ గ్రహించాడు. అలా అతడు గ్రహించడానికి కారణం సావిత్రి. ఆమె ఆదరణ, అప్యాయత, పదహారేళ్ల వయసుకే సంసార బాధ్యతలన్నీ నెత్తినేసుకొని ఆరిందాలా ప్రవర్తించటం, అతన్ని ముగ్ధుణ్ణి చేశాయి. మరునాడు నరహరితో శలవు పుచ్చుకుంటూ 'అభ్యంతరం లేకపోతే' అనే నపరణతో తన కోరికను వెలిబుచ్చాడు. వెంకటముని పలుకులు నరహరిని ఆనందపరిచాయి. నాల్గేళ్ల నుంచి అతడు కూతురి వివాహసమస్య యెలా పరిష్కరింపబడుతుందాయని ఒంటరిగా బాధపడుతున్నాడు. కనీసం అయిదారువందలైనా లేకపోతే పెళ్లికాదు. ఉన్న అప్పుకాక మరోకొత్త అప్పుచేసేందుకుకూడ సిద్ధపడతాడు గాని, అప్పు యిచ్చే వారెవరు? ఎంతో దూరంనుంచి పెద్ద బరువును మోసుకువస్తున్నట్లుగా ఫీలయ్యాడు నరహరి వెంకటముని కోరిక విని.

శేట్‌గారు వుచితంగా యిచ్చిన వందరూపాయలు, వెంకటముని నిలువచేసుకున్న వందరూపాయలు కలిపి రెండువందలతో సావిత్రీ వెంకటమునుల వివాహం నిరాడంబరంగా జరిగిపోయింది మరునెలలోనే! మరి కొద్దిరోజుల్లో నూతన దంపతులు ప్రత్యేకంగా కాపురం పెట్టారు. సావిత్రి తనకు భార్యకావటం తన పూర్వజన్మ సుకృతమని భావించేవాడు వెంకటముని. ఆదంపతుల జంట అన్యోన్యంగా, ఆనందంగా జీవితాన్ని గడుపుతూ కాలగమనాన్ని కూడ యించుక గమనించేవారు కాదు.

(3)

ముచ్చటగా మూడేళ్లయినా గడవకముందే వారి దాంపత్య జీవితానికి విఘాతం యేర్పడింది. అదృష్టవంతురాల్నని మురిసిపోయే సావిత్రి ముచ్చట,మూడునాళ్ల ముచ్చటగా నిలిచిపోయింది. నాల్గురోజులు మామూలు జబ్బుతోనే ఆకస్మాత్తుగా కన్నుమూశాడు వెంకటముని. వెంకటముని పోయేనాటికి సావిత్రి నిండు గర్భవతి. ఆమె జీవితానికి వెంకటముని మరణం ప్రశాంత పెలో



"...కేవో వ్యక్తిగతమైన గొడవలున్నాయి. అందుకే ఈ వేషం వేయుల్సి వచ్చింది గురూ!

వరంలో బండరాయి విసిరేశినట్లయింది. విద్యుదాఘాతంలా తగిలిన ఆదెబ్బతో ఆమె రెండు మాసాలపాటు కోలుకోలేకపోయింది. పాపం! వృద్ధ నరహరికి కష్టాలమీద కష్టాలు! తగిలిన వేలుకే దెబ్బ తగులుతుందని తన్ను తానే పూరడించుకొని, ఒహరకమైన వేదాంతంతో, సంసారాన్ని కొనసాగించేవాడు. జబ్బులోనే సావిత్రి ప్రసవించడం, అతికష్టమ్మీంద తల్లీబిడ్డల ప్రాణాలు నిలవడం జరిగింది. అంత విషాదంలోను నరహరి మనుమరాలిని ముద్దాడుతూ తన భార్య జ్ఞాపక చిహ్నంగా ఆపాపకు రామలక్ష్మిఅనిపేరుపెట్టాడు.

కాలగమనం యెవరికోసమూ ఆగిపోదు. సావిత్రి దాంపత్య జీవితం ఒక స్వప్నమాత్రంగా నిలిచిపోయింది. కాని స్వప్నమేనని అనుకొనేందుకు వీలులేకుండా ఒక జ్ఞాపకచిహ్నాన్ని విడిచిపోయింది. అదే రామలక్ష్మి. మూడేళ్లు నిస్సారంగా చెప్పుకోదగ్గ మార్పులు లేకుండా వారి జీవితాలు గడచిపోయాయి. శేట్‌గారి కొట్టులోని వెంకటముని ఖాళీని నరహరి కొడుకు భర్తీచేశాడు. 'ఒకే సంసారానికి యిద్దరి సంపాదనా' యని విధి వినుక్కున్నట్టు వృద్ధుడు కన్నుమూశాడు. నరహరి మరణానికి అందరికంటె యెక్కువగా విలపించింది సావిత్రి. "పట్టుడు కొమ్మ పోనే పోయింది. త్రొక్కుడు కొయ్యనుకూడ నరికేశావా భగవాన్! నాకెందుకు చావురాదు!" ఆమె లబలబకొట్టుకుంది.

సావిత్రి అపురూప సౌందర్యరాశి గాకున్నా అందవిహీనురాలేం గాదు. చామనఛాయే యైనా ఆకర్షణీయమైన కళ్లు. కొనదేరిన నాశికాగ్రము. చిన్న నోరు. మనిషెంతో కుదురుగా వుంటుంది. ఎదురింట్లో నివసించే నారాయణ అవకాశం దొరికినపుడెల్లా ఆమె వంకే వివిధ కోణాల్లో చూచేవాడు. నారాయణ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో గుమాస్తా. షోకిల్లా పురుషుడు. నిశ్చలంగా తొణకని కుండలా తన చూపుల్ని ఖాతరు చేయకుండా కనీసం ముఖమెత్తైనా తనవైపు చూడని సావిత్రి ప్రవర్తన తన అహానికీ, పెద్దదెబ్బయని భావించాడతను. ఏలాగైనా ఆమెని లొంగదీసుకోవాలియని నిశ్చయించుకున్నాడు. అందుకే సావిత్రి తమ్ముడు సుబ్బరామునితో స్నేహం కలిపి మాటిమాటికి యింటికి వచ్చేవాడు. సావిత్రితో మాట్లాడేవాడు కల్పించుకొని మరీని.

పాపం! సావిత్రి! ఆమెలో అంతస్సంఘర్షణ జరుగుతోంది. దాంపత్య జీవితంలో ఆనందపు అవధుల్ని చేరుకొనేటప్పుడు భర్త మరణించేడు. తన ఆనందానికి నూరేళ్లు నిండినట్లేనా? బ్రతుకంతా మోడుబారి పోవలసిందేనా—! .. కాదు. కాదు. ఏమైనాసరే తను నైతికంగా భ్రష్టురాలు కాదు. తద్వారా తనకే గాకుండా తన చిన్నారి శిశువుకు కూడ ద్రోహం చేసినట్లవుతుంది. ఈలా ఆలోచిస్తూ కన్నీరు కార్చేది. "అమ్మా! యెందుకే యేడుస్తున్నావు?" అని చిన్నారి రామలక్ష్మి ముచ్చటగా అడుగుతే ఆ అమ్మాయిని గట్టిగా తన గుండెల కదుముకొని "లేదమ్మా! యేడ్వటం లేదు. నవ్వుతున్నానుగా! చూడు!" అని లేని నవ్వు తెచ్చిపెట్టుకొనేది.

కాని, ఆమె యెంత పెనుగులాడ్నా, ఆమెలోని పాశవిక శక్తి ఆమెని జయించేసింది. ఎంతో బెట్టుగా వుండాలని ప్రయత్నించినా చివరికి ఒక మధ్యాహ్నంవేళ ఒంటరిగా తనున్నప్పుడు వచ్చి మంచి నీళ్లడిగిన నారాయణ తనుతెచ్చిన లోటాకు బదులు తన చేయే గట్టిగా పట్టుకుంటే కాదన లేకపోయింది.

(4)

సావిత్రీ నారాయణల సంబంధం కొన్నినాళ్లకే బయటకు పొక్కింది. సుబ్బరాముడు ఒకరోజు అక్కని గట్టిగా దండించాడు. పౌరుషవంతురాలైన సావిత్రి మరునాడే వేరే చిన్న పాక ఒకటి అద్దెకు తీసుకొని తన కాపురాన్ని మార్చేసింది. దేవతవు, హృదయరాణివి అని ఏమేమో చెప్పి పూరించిన నారాయణ ఆమె జీవిత బాధ్యత తను వహించవలసివస్తుందేమోనని హడలిపోయాడు. తనంతకు తాను గట్టిగా ప్రయత్నం చేసుకొని మరో వూరికి బదిలీ చేయించుకున్నాడు.

నైతికంగా పతనమయినందుకు, పదుగురి నోటిలో తన బ్రతుకు బయట పడినందుకు సావిత్రి యెంతగానో దుఃఖించింది. ఆత్మహత్య చేసుకొని మరణిస్తే పీడా పోతుందని యెన్నో సారులు ఆలోచించింది. కాని అందుకు కూడ ఆమెకు సాహసంలేకపోయింది. తనెన్నో రోజుల నుంచి దాచుకున్న యిరవై రూపాయలు పెట్టుబడిగా పెట్టి చిన్నచిల్లర కొట్టుపెట్టింది. ఉదయంపూట యిడ్లీలు, దోసెలు బాగా ఖర్చవుతున్నవి. బీడీలు, సిగరెట్లు, పిప్పరమెంట్లు, బిస్కత్తులు—ఆమె అంగడిలోని సామానులు. కొట్టుబెట్టిన వేళావిశేషం మంచిది కాబట్టితిండికి లోపంలేకుండా బాగానే జరిగిపోతూంది. నారాయణ అనుభవంతో సావిత్రి పూర్తిగా కన్ను దెరిచింది. జీవితంలో యేమైనాసరే తిరిగి తప్పటడుగు వేయకూడదని నిశ్చయించుకుంది.

కాని—అందమైన వయసులోని స్త్రీ ఒంటరిగా వుంటేలోకం సహిస్తుందా? అందులోను ఆమె పతితగా నలుగురి నోళ్లలోను పడింది. చిల్లరకొట్టు మిషతో రకరకాలైన మనుషులు వచ్చి వెకిలిచేష్టలు, వెధవ్వేషాలు వేసేవారు. పాపం!

సావిత్రి అవన్నీ సహించేది. వారిని దూరం చేసుకుంటే తను అంగడి మాయవలసివస్తుంది. తన జీవిత మనుగడ దెబ్బతింటుంది. అందర్నీ దూరంగా వుంచుతూనే చిరునవ్వులు చిందిస్తూ వార్ని ఆకర్షిస్తూ, కవ్విస్తూండేదామె. అందులో ఆమెకోరకమైన ఆనందం లభ్యమయ్యేది. పురుషజాతిమీద కసితీర్చుకుంటున్నానని భావించేది కూడ. ఏది ఏమైనా సావిత్రి రెండోసారి నైతికంగా పతనం పాలుగాకున్నా నాల్గురోజులకోసారి ఆమెని కథానాయికగా చేసుకొని చిలవలు పలవలతో కథలు ప్రసారితం చేసేవారు. పురుషులే గాకుండా తోటి స్త్రీలు కూడ ఆధారం లేకుండా వూరికే తన్నుచూచి దవడలు నొక్కుకోవటం, మెటికలు విరచటం చూచిన ఆమె యెంతో బాధపడేది.

ఏదైనాసరే, అది కష్టమైనా, సుఖమైనా క్రొత్తలో మనుషుల్ని కళవళపరచటం, ఆనందోద్వేగుల్ని చేయటం జరుగుతుంది. కాని.....అలవాటయిన తర్వాత అవి మామూలుగానే వుంటవి. అందుకే సావిత్రికి కూడ నిశ్చలత అలవడింది. తన మీది కట్టుకథల్ని విని కూడ, చిరునవ్వు నవ్వి ఎగతాళిగా కనుబొమలు యెగరేయటం కూడ అలవరచుకుంది.

మరో అయిదేళ్లు గడచిపోయాయి.

రామలక్ష్మికిప్పుడు పదేళ్లు! పసిమిపచ్చటి ఛాయతో తల్లి పోలికల్ని పుణికిపుచ్చుకొని ఆకర్షణీయంగా తయారవుతోంది. సావిత్రి సావిత్రమ్మగా పరివర్తన చెందింది. ఆమె రామలక్ష్మినెంతగానో ప్రేమించేది. తన ప్రాణాలన్నీ ఆ అమ్మాయి మీదే బెట్టుకొనివుంది. యెంతో అంతో సంపాదించి తగిన మనువుచూచి ఆ అమ్మాయిని ఒకయింటిదాన్ని చేస్తే ప్రపంచంలో, తన పాత్రాభినయం పూర్తవుతుందని యెన్నోసార్లు భావించేది.

(5)

కడపలోని ఒక ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలుకి మేనేజర్ నరసింహారావు. తనక్రింద పనిచేసే ఆరుమంది టీచర్లకు, చదువుకొనే వందా యాభైమంది బాలబాలికలకు తనే సర్వాధికారి ననుకుంటాడు. మనిషి ఒడ్డూ పొడుగు గల్గి కోరమీసాలతో గంభీరంగా వుంటాడు. యాభై పడిలో పడ్డా అతనికి స్త్రీచాపల్యత పోలేదు. భార్య అయిదారేళ్ల క్రిందటే చనిపోయింది. ఒకే సంతానం ఆదంపతులకు. ఆ అబ్బాయి పేరే విజయరాఘవులు. నరసింహారావుకి తనకొడుకు ప్రవర్తన విలక్షణంగా అవుపించినా ఒకేకొడుకు గాబట్టి అనురాగాధిక్యతవల్ల గట్టిగా దండించలేకపోయేవాడు. కొడుక్కు స్కూల్‌ఫైనల్‌తో చదువు ఆపుచేయించి టీచర్ ట్రైనింగుకు పంపిస్తే రెండేళ్లలో సెకండ్రీ గ్రేడ్ టీచర్‌గా తయారయి స్వంత స్కూల్లోనే టీచర్‌గాచేరి బడి అజమాయిషీ అంతా చూచుకుంటాడని అనుకున్నాడు నరసింహారావుగారు. కాని స్కూల్ ఫైనల్ మంచిమార్కులతో పాసుచేసిన విజయరాఘవులు కాలేజీలో చేరాలని పట్టుబట్టాడు. తండ్రికి తెలియకుండానే అప్లికేషన్ పెట్టటం, సీటుగూడ రావటంతో నరసింహారావు మరింక మాట్లాడలేక అందుకంగీకరించాడు. పదహారేళ్ల తన జీవితంలోను విజయరాఘవులకి పరిచితమైందల్లా తన చదువు—నాన్న! అంతే! కాని కాలేజీలో చేరినతర్వాత పూర్తిగా మారిపోయాడు. ఆమార్పు మంచివేపుకేయైనా నరసింహారావుగారి లాంటివారి దృష్టిలో విమర్శనీయమైంది. కాలేజి పుస్తకాలతోనే సరిపెట్టకుండా యెన్నో యితర పుస్తకాలు చదివేవాడు విజయరాఘవులు. కాలేజిలో చేరిన మరు యేడే నరసింహారావుగారు బట్టలు కుట్టించుకోమని డబ్బు చేతబెడితే టస్సారు, హనావాపాంట్లు, పాప్లిన్, బెన్ని షర్ట్సుకు బదులు ఖద్దరు జుబ్బాలు, ఖద్దరు పైజామాలు కుట్టించుకున్నాడు. ఎప్పుడూ రకరకాలైన రాజకీయవాదుల వెంట తనపుత్రుడు కనిపించటం గమనించిన నరసింహారావు యెంతో బాధపడేవాడు. ఒకటిరెండుసార్లు సున్నితంగానే కొడుక్కు నచ్చచెప్పాలని కూడ ప్రయత్నించారు. విజయరాఘవులు యెంతో తాపీగా, తను చెడిపోవటంలేదని, మరేం గాభరాపడవద్దని తనకే నచ్చచెప్పేందుకుపూనుకోవటంతో మిన్నకున్నాడు. పంథొమ్మిది వందల నలభై రెండవ సంవత్సరం వచ్చింది. అది ఆగస్టు నెల. దేశనాయకులందర్ని అకారణంగా ఆంగ్లప్రభుత్వంజైళ్లలోక్రుక్కింది. దేశమంతా అట్టుడికిపోయింది. సామాన్య ప్రజానీకంలోగూడ వుద్రేకం అవధులు దాటింది. జనులు పరాయి ప్రభుత్వానికి దెబ్బకు బదులు దెబ్బయిచ్చి కసి తీర్చుకోవాలనుకున్నారు. తత్ఫలితమే దేశంలోని పలుపట్టణాల్లోనే గాకుండా గ్రామసీమల్లోకూడ విప్లవజ్వాలలు ఆవిర్భవించాయి. మామూలుగా కాలేజీకి వెళ్లిన విజయరాఘవులు ఒకనాడు రాత్రి అయేసరికి కూడ యింటికి రాలేదు. నరసింహారావు కళవళపడ్డాడు.

తనక్రింద పనిచేసే టీచర్లు తను పట్టణమంతా గాలించారు. కాని అతని జాడే కనుపించలేదు. మరునాడు పోలీస్ స్టేషన్నుంచి కబురొచ్చింది.కడప—కృష్ణాపురం మధ్య రైలువంతెన పడగొట్టేందుకు ప్రయత్నించారని యిరవైమంది యువకుల్ని జైల్లోక్రుక్కారు. వారిలో విజయరాఘవులు ఒకరు.కటకటాలమధ్య నున్న కొడుకును కల్సుకోవలసివచ్చినందుకునరశింహారావు యెంతో బాధపడ్డాడు. ప్రభుత్వ సహాయంపొందే పాఠశాల మేనేజర్ తను. ప్రభుత్వంతోపోరాడటానికి తలబడ్డ దేశభక్తుడు తనకొడుకు. అధికార్ల యెదుట పళ్లబిగింపుతో కొడుకు చర్యల్నిపూర్తిగా అసహ్యించుకొని, ఎవరైనాసరే ప్రభుత్వ ద్రోహానికి తగిన శిక్షననుభవించవలసిందేనన్న నరశింహారావు, యింటికొచ్చి జీవితంలో మొదటిసారిగా బోరుమని యేడ్చాడు.

విజయరాఘవులకి ఆంగ్లప్రభుత్వం ఆరుమాసాలు కఠినశిక్ష విధించింది. కొడుకు చిరునవ్వుతో శిక్షను స్వీకరించి వినయంగా చేతులు జోడించి తనవద్ద శలవు పుచ్చుకుంటూంటే నరశింహారావు కళ్లు ఆర్ద్రములయ్యాయి. తను బానిస. కొడుకు వీరుడు. తమిద్దరి మధ్యా అగాధములైన అంతరాలు యేర్పడినవని ఆనాడే మనసులో గొణుక్కున్నాడు గూడ.

ఆరుమాసాల జైలువాసం విజయరాఘవుల్లో మరింత మార్పును దెచ్చింది. ఎంతోమంది స్వార్థత్యాగులు, ఎన్నో రంగాల్లో ప్రవీణులైన అనేకమంది ప్రజ్ఞావంతులు జైలునిండా క్రిక్కిరిసి వున్నారు. పరాయి పాలకుల దృష్టిలో వారంతా అతిప్రమాదకారకులు! వారితో కలిగిన పరిచయంవల్ల విజయరాఘవుల్లో సాహిత్యాభిలాష, సంస్కరణ దృష్టి అలవడ్డాయి. మాలపల్లి రచయిత శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి ప్రసంగాలు, దేశభక్తుడు సుతిమెత్తని మాటలతో వివిధ విషయాలపైన తన అభిప్రాయాలు దెల్పటం, మహోదధిలాంటి ప్రకాశంగారి వుద్రేకవుద్వేగాలు—విజయరాఘవులు తనెరిగింది, వింది యెంత తక్కువోనని ఆశ్చర్యపోతూ, విస్ఫారిత నయనాలతో వారివంక చూస్తూ విజ్ఞాన తృష్ణ తీర్చుకోవాలని దీక్షవహించాడు. ఆరుమాసాలు గడచి తను విడుదల అయ్యేనాటికి తన జీవితమనుగడ యెలావుండాలో ఆవిషయం మీద ఒక నిశ్చితాభిప్రాయానికి రావడమే గాకుండా వివిధ విషయాలపైన అతడి దృష్టి మరింతగా వికసించింది.

(6)

జైలునుంచి యింటికొస్తూనే తమ యింట్లో క్రొత్తవారిని చూచి ఆశ్చర్యపోయాడు విజయరాఘవులు.

"ఎవరు కావాలండీ! నరశింహారావు గ్రామాంతరమెళ్లారు." తలుపువద్ద నిలుచుని తనుప్రశ్నించి తిరిగి జవాబు నాశించకుండానే చెప్పేసింది రామలక్ష్మి.

తెల్లటి పరికిణీపైన బుటాపూవుల వాయిల్ పైట, నీరెండకు చెవులపోగుల ఎర్రటిరాళ్ల కాంతిపడి ధగధగలాడే పసిమిరంగు చెక్కుటద్దాలు, సోగకన్నుల చూపుల్లో అంత్యంకాకర్షణతో చూసే చురుకుదనము, పండ్రెండవ యేట మొలకెత్తే నూత్న యవ్వనఛాయలతో దర్శనమిచ్చిన రామలక్ష్మి పరకాయించి చూస్తూ మవునంగా అలావే నిలబడ్డాడు విజయరాఘవులు.

"ఏమిటయ్యా! మాటలు రావా!" తన్ను పరకాయించి చూస్తున్న యువకుడ్ని తీక్షణంగా అడిగిందామె.

విజయరాఘవులు జవాబిచ్చేలోగానే సావిత్రమ్మ కూతురు మాటలు విని బయటకు వచ్చింది. తలమీద చిన్న వెంట్రుకలు, ఖద్దరు జుబ్బా, పైజామా చేతిలో ఖద్దరు పంచీ, గంభీరమైన చూపులు— ఆగంతకుడ్ని చూసినవెంటనే గాకున్నా కొన్నిక్షణాలోనె ఆమె గుర్తించిందతడెవరో.

ప్రవర్తన ఆమెకు భయకారణ మవుతోంది. కాంక్షా పూరితమైన లాలస దృష్టులతో తనవైపువారకే చూడటం, వడ్డన చేసేటప్పుడు, నీళ్ళిచ్చేటప్పుడు— అవకాశం దొరికినప్పుడల్లా తనహస్తాల్ని కావాలని స్పృశించటం అతడు చేస్తుంటే ఆమె భీత హరిణిలా గడగడలాడేది. అందమైన ఆడదాన్నిగా నన్నెందుకు సృష్టించావు భగవంతుడా యని మనసులో ఆ సృష్టికర్తపై కూడ విసుక్కునేది.

8

ప్రతిరోజూ తెల్లారి తను లేచేసరి కల్లా చదువుకుంటూనో, వ్రాసుకుంటూనో, తనగదిలో కనిపిస్తూ తనులేచినవెంటనే క్రితం రోజు యింగ్లీషు పాఠాన్ని అప్పగించి క్రొత్త పాఠాల్ని చెప్పించుకునే రామలక్ష్మి ఒక రోజు తనగదిలో కన్పించక పోయేసరికి ఆశ్చర్యపడ్డాడు. విజయరాఘవులు. ఏమిటీ కారణం అని ఆలోచిస్తూన్నంతలోనే అవనత వదనయై చేతిలో ట్రంకుతో సావిత్రమ్మ, ఆమె వెనుకే బ్యాగ్ పట్టుకొని గ్రుడ్లనీరు గ్రుక్కుంటూ రామలక్ష్మి గదిలోకి వచ్చారు. ఆతల్లీ కూతుళ్ల హఠాత్ ప్రయాణానికి విస్తుపోయాడు విజయరాఘవులు. ఆశ్చర్యంగా "ఏమిటిది?" ప్రశ్నించాడు.

సావిత్రమ్మ గొంతు నిండుగా కన్నీళ్లున్నట్లున్నవి. అతి ప్రయత్నం మీద "వెళ్లివస్తాం! నాయనా!" అంది.

రామలక్ష్మి యేదో మాట్లాడాలని విఫలయై వెక్కివెక్కి యేడ్చింది.

"ఛీ! ఏమిటిది! రా! పోదాం!" సావిత్రమ్మ అంటూ వెను తిరిగింది.

విజయరాఘవులకి వారి ప్రవర్తన ఆవంతకూడ అర్థం కాలేదు. గది తలుపు దాటబోయేవరకు విభ్రాంతితో వారివైపే చూస్తున్న అతడు ఒక్క ఉరుకున వార్ని సమీపించి రామలక్ష్మి చేతిలోని బ్యాగ్‌ను లాక్కుంటూ

"విషయమేమిటో చెప్పండి! ఎందుకీ హఠాత్ ప్రయాణం? ఎక్కడికి?" గట్టిగా అరచాడు.

రామలక్ష్మి యెంతగా ఆపుకోబోయినా వెక్కిళ్లు వస్తూనే వున్నాయి. సావిత్రమ్మ స్థాణువులానిల్చుండిపోయింది.

విజయరాఘవుల ప్రశ్నకు ఆమె యేమని జవాబివ్వగలదు? ఆరాత్రి నరశింహారావులోని పాశవిక శక్తులు విజృంభించి తన్ను లొంగదీసుకోవాలని ప్రయత్నించాడని, కాని తాను యెంతో కష్టంమీద అతని బారి నుంచి తప్పుకోగలిగిందని, అతని కుమారునితోనే ఆమె యేమని చెప్పగలదు?

"సీతా! నీవైనా చెప్పవూ!" విజయరాఘవులు కొంతో విసుగు. మరెంతో కోపం కలసిన కంఠ స్వరంతో రామలక్ష్మిని ప్రశ్నించాడు.

"మీనాన్న ....మా అమ్మని......" అంతలోనే రామలక్ష్మి నోరు మూసివేసింది సావిత్రమ్మ.

విజయరాఘవులకు తన కాళ్ళక్రింద భూమి క్రుంగి పోతోందా అనిపించింది. రామలక్ష్మి చెప్పిన ఆరెండు మాటలతో అతనికంతా అవగతమైంది. ఛీ! తనతండ్రి యెంత నీచుడు. తన మాపాన తను బ్రతుకే అమాయకురాలైన ఒకస్త్రీకి ఆశలు చూపించి నమ్మించి ద్రోహం చేయాలని పూనుకుంటాడా? వారి పరిస్థితులన్నీ తనకు తెలుసు! 'నా' అనేవాళ్ళు యెవరూలేరు వారికి. పాపం లేకుండానే శిక్ష! పెళ్ళికెదిగిన బిడ్డతో—ఒంటరిగా — అబ్బా! మరింక ఆలోచించలేకపోయాడు విజయరాఘవులు.

"మాకర్మ సరిగాలేదు! వెళ్ళివస్తాం నాయనా!" అంది సావిత్రమ్మ రుద్ధకంఠంతో.

విజయరాఘవులు జవాబివ్వలేదు. నిశ్చలంగా నిలబడివున్నవాడల్లా ఒక నిర్ణయానికి వచ్చినట్టు "రండి! పోదాం!" అన్నాడు.

తల్లీ కూతుళ్ళిద్దరూ అతని మాటలకు విస్తుపోయారు. సావిత్రమ్మ అంది. "వీడ్కోలివ్వవలసిన వారం కాదు నాయనా! నీవు నిలు" అంటూ నడక సాగించింది.

వంకెనున్న షర్టువేసుకుంటూ "మీరెక్కడకూ పోవలసిన అవసరంలేదు! మీరక్షణ భారం నేను వహిస్తాను. అమాయకమైన సీత జీవితం కలుషితమైన యీ సమాజపు విషచ్ఛాయల్లో పడి కృశించి, నశించటం నేను సహించను. పదండి వేరే అద్దెయిల్లు యిప్పుడే తీసుకొందాం" అన్నాడు.

సావిత్రమ్మ తమ ప్రస్తావన మరచిపొమ్మని విజయరాఘవుల కెంతగానో చెప్పింది. పరాయి వాళ్ళమయిన తము తండ్రీ కొడుకుల మధ్యకు వచ్చి వేరు చేస్తున్నారని లోకం ఆడిపోసుకుంటుందని చెప్పింది.

కాని విజయరాఘవులు పట్టుదల మనిషి. తను వచ్చిన నిర్ణయానికి తిరుగులేదన్నాడు. "నామాట కాదంటే నామీద ఒట్టు" అన్నాడు.

ఆదినమే, అదే టవున్‌లో వేరే వీధిలో రెండు గదులుగల చిన్నఅద్దెయింటిని తీసుకొని అందులో వారు ముగ్గురు కాపురం పెట్టారు.

నరసింహారావుకు యిదంతా తెలిసికూడా యేమీ మాట్లాడలేక పోయాడు. తనతో యీవిషయం ప్రస్తావించిన ఒకరిద్దరితో వాడు తన కొడుకే కాడని వాడికి తనకు యేలాంటి సంబంధం వుండదని అన్నాడు. కాని మనస్సులో అతనిలోని హృదయం అతన్నే బాగా చీవాట్లు పెట్టింది. "కొడుకులకాదర్శం తండ్రులంటారు. నా కుమారుడు నా ఆదర్శాన్నే అనుకరించి వుంటే వాడొక తుచ్ఛుడైన నీచపు వెధవగా మారిపోయి వుండును. వాడు చేసేవన్నీ మంచివే! కాని నేను వాణ్ణి అభినందించేందుకు కూడా శక్తిలేనివాణ్ణి" అని మనసులోనే అనుకున్నాడు నైతికంగా బలహీనుడైన నరసింహారావు.

9

వ్యాసాలూ, కథలు ద్వారా పత్రికల్లో వచ్చే రెమ్యూనిరేషన్ యే పరిస్థితుల్లోను నెలకు యాభై రూపాయలు కూడా మించదు. మునుపటిలాకాదు. విజయరాఘవులు నేడు కొత్తబాధ్యతలు పైనవేసుకున్నాడు. తన మనుగడతోపాటు మరి రెండు ప్రాణాలుకూడా తనమీద ఆధారపడి వున్నవి. అంచేత, ధరలు ఆకాశాన్నంటే కరువు కాలంలో ఆయాభై రూపాయలు పదిహేను రోజుల తిండికికూడా సరిపోవు. సావిత్రమ్మ తాను కూలిపనికి పోతానంది. కాని విజయరాఘవు లందుకంగీకరించకుండా తనరాట్నం ఆమెకప్పగించి వీలుదొరికినప్పుడెల్లా రాట్నం ముందు కూర్చోమన్నాడు. తాను నాల్గు ప్రయివేటు ట్యూషన్లు మాట్లాడుకున్నాడు. రాత్రులందు మాత్రం మాలవాడలోని వయోజన పాఠశాల సక్రమంగా జరుగుతూనే వుంది. రామలక్ష్మి చదువుకూడా చురుగ్గా సాగుతూనే వుంది. విజయరాఘవు లామెకు మెట్రిక్ పుస్తకాలు తెప్పించాడు. ఆమె యెంతో శ్రద్ధగా చదువులోలీనమవుతోంది.

సావిత్రమ్మ తన ముప్ఫయ్యేళ్ళ పై జీవితంలో విజయరాఘవులవంటి వ్యక్తిని చూచింది యిదే ప్రథమం! ఆమె జీవితానుభవం ఆమెకు కొన్ని స్థిరమైన అభిప్రాయాలు కలుగజేసింది. పురుష జాతి విశ్వాస హీనమైందని, స్వార్థరహితంగా వారేపనులు చేయరని ఆమె అభిప్రాయం! కాని విజయరాఘవుల్ని చూచిన తర్వాత తన భావాలకు పునాదులులేవని తెలుసుకొంది. రాక్షసులు ఎక్కడో లేరని, మానవుల్లోనే మనస్సునుబట్టి ఆవర్గ విభజన అలా పేర్లుబెట్టి పిలువబడుతుందని ఆమె గ్రహించింది. విజయరాఘవుల్ని చూచినప్పుడెల్లా ఆమెనేత్రాలు కృతజ్ఞతతోసజలములయ్యేవి. కాని సావిత్రమ్మకున్న చింతల్లా ఒకటే!— రామలక్ష్మి వివాహం. తమ రక్షణ భారాన్ని యే బాధ్యతా లేకున్నా మీదవేసుకున్న విజయరాఘవులతో ఆప్రస్తావన తెచ్చి అతన్ని మరింత కష్టపెట్టేందుకు ఆమె మనసిచ్చగించలేదు.

రోజులు గడుస్తున్నవి.

సమాజం చాలా విచిత్రమైంది. సమాజమంటే ఒకప్రాణములేని వస్తువుకాదు. మానవుల సమూహమేకదూ! అంచేతనేనేమో ఆ మానవుల్లోని అధిక సంఖ్యాకుల భావాల్ని చిలకపలుకుల్లా పలుకుతుంది సమాజం! చాలమంది మానవులు తాము చేసే ప్రతిపనికీ లాభనష్టాలు బేరీజు వేసుకుంటారు. తాముచేసే చర్యలు తమ స్వార్థప్రగతికి బాటలుగాభావిస్తారు. కాబట్టి యితరులు చేసే పనులన్నికూడా అదే దృష్టితోనే చూస్తారు అలా చూచిన పనుల నుండి ఒక ప్రవాహం పుట్టింది. సావిత్రమ్మ వల్లోవేసుకుందని ఆ పుకారు సారాంశం! ఇల్లాంటి వార్తలు పుట్టటమంటూ జరుగకూడదు. పుట్టినవా మరి యేమంచి వార్తకు లేనంత ప్రచారం వచ్చేస్తుంది. మొట్టమొదటి సారిగా యీ ప్రమాదాన్ని విన్నప్పుడు సావిత్రమ్మ కొయ్యబారి పోయింది. తనెందుకింకా బ్రతికి వున్నానని బాధ పడింది. ప్రశాంతంగా జరిగిపోతూండమనుకున్నతమ జీవితంలో యేదుష్ట శక్తి తిరిగి విషం చిలకరిస్తోందేనని విలవిల్లాడింది. ఈలాంటి ప్రవాదాలకి కట్టు కథలకు తమేం చెదరదు. కాని

కాని తనబిడ్డ భవిష్యత్ జీవితానికి పెను ఆటంకాలుగా అడ్డువస్తాయనేదే ఆమె బాధ!

విజయరాఘవులకి హితులమని, శ్రేయోభిలాషులమని చెప్పుకొనేవారు అతన్ని సమీపించి డొంకతిరుగుడుగా విషయాన్ని వివరించి "ఏకెందుకు యీబాదరబందీ! అభివృద్ధిలోకి రాదగ్గవాడివి. భవిష్యత్తును పాడుచేసుకోబోక!" అని హెచ్చరించారు. అల్లాంటివారి మాటల కతడు చిన్నచిన్నగా నవ్వి "మీరు చెప్పేదానికంటె ముందుగానే నేను కూడా విన్నాను. కాని వాలో యేదైనా పాపముంటే నేను భయపడాలి! మాలో పవిత్రత వున్నంతవరకు యీ నీచ ప్రచారాలు మమ్మల్నేం చేయవు. ఈలాంటి గాలికబుర్లు విన్నతర్వాత ఆకుటుంబం మీద నాకు మరింత ప్రేమ యేర్పడింది" అనేవాడు!

ఒకరోజున సావిత్రమ్మే అంది. "నాయనా! ఎందుకు మాకోసం అనవసరంగా అపవాదులు పాలవుతావు? మమ్మల్ని వెళ్లనీ! మాకర్మమాది! పుట్టించిన దేవుడు పూరివేయక పోలేడు!"

అందుకు విజయరాఘవులకి కోపం వచ్చింది. "ఏమిటమ్మా! నీశుష్క వేదాంతం! మరింక మాట్లాడవద్దు." కూకలు వేశాడు.

రోజాలు గడుస్తున్నకొద్దీ సావిత్రమ్మకు రామలక్ష్మి వివాహసమస్య తీవ్రంగా కలవరం చేస్తోంది. మరింక ఆగలేక ఒకరోజు విజయరాఘవులతో ప్రస్తావించింది. విజయరాఘవుల మనస్తత్వం యెరగటంచేత యిప్పుడామె తను మాట్లాడేటప్పుడు కొన్ని భావాల్ని దాచుకోవటం మానేసింది. రామలక్ష్మికి వివాహం త్వరగా జరిగిపోవాలని తనెందుకు ఆరాటపడుతోందో, తన మనసులోని భావాల్ని చెప్పి "నేడో రేపో ఈడేర వచ్చు! ఆకొద్దికార్యం నీచేతుల మీదగా జరిపించి పుణ్యం కట్టుకోనాయనా!" అంది.

ఆమె చెప్పిన మాటలు శ్రద్ధగావిన్న విజయరాఘవులు ఆమె దూరాలోచనకు! మేధాసంపత్తికి అచ్చెరువందుతూ "అలాగేనమ్మా నాల్గునెలలు మాత్రం ఓర్చుకో! మార్చిలో సీత మెట్రిక్ పరీక్ష రాస్తుంది. తప్పక పాసవుతుంది. కూడ. తర్వాత కార్యక్రమం ఆమె వివాహవిషయమే! నీవు నిశ్చింతగా వుండు! కలవరపడబాక" భరవసా యిచ్చాడు.

ఈసంభాషణ జరిగిన రెండు మాసాలకే రామలక్ష్మి వ్యక్తురాలు కావటం, మరి రెండు మాసాలకే నెల్లూరికి వెళ్లి మెట్రిక్‌పరీక్ష వ్రాసి రావటం జరిగిపోయింది. విజయరాఘవులు సావిత్రమ్మకు తను యిచ్చిన వాగ్దానంప్రకారం రామలక్ష్మి వివాహప్రయత్నంలో నిమగ్నుడయ్యాడు. సంస్కారభావాలుగల అనుకూల వరుడికోసం అతడు అన్వేషణ కొనసాగిస్తున్నాడు.

10

యవ్వన ప్రాదుర్భావంతో రామలక్ష్మిలో భౌతికంగానే గాకుండా మానసికంగా కూడ మార్పువచ్చింది. ఆమె నేడు చిన్నబాలికేం గాదు. యుక్తాయుక్తవిచక్షణ జ్ఞానం అలవడింది. తన తల్లి జీవితం యెలా కష్టభూయిష్టమైందో ఆమె తన్ను పెంచేందుకు యెన్ని అగచాట్లు పడిందో రామలక్ష్మి బాగా గ్రహించింది. విజయరాఘవులు తనపెళ్లి ప్రయత్నాలకని వరాన్వేషణలో వున్నాడు. కాని తన మనసులో విజయరాఘవుల ముద్ర అతనితో పరిచయమైన తొలినాడే హత్తుకపోయింది. తనతనిపై ఆశ పెంచుకోరాదనుకుంటూనే అజ్ఞాతంగా అతన్ని ప్రేమిస్తోంది. నాల్గేళ్లపాటు నిదానంగా హృదయక్షేత్రంలో పెరిగిన ఆప్రేమ యెంత బలవత్తరమైందో ఆమెకిప్పుడిప్పుడే అర్ధమవుతోంది. విజయరాఘవులకిగాని, తనతల్లికిగాని యిలాంటి భావం వూహాలోకయినా వచ్చినట్లులేదు. తన కర్తవ్యమేమిటి? తనకోరికను యెలా వెలువరించాలి? అథవా వెలువరించినా అతడందుకంగీకరిస్తాడా? అదికూడ ఒకప్రశ్నే! అతనిహృదయం యెల్లప్పుడూ సారస్వతం వైపుకు, సాంఘికసేవ వైపుకే పయనిస్తూ వుంటుంది. పాఠాలు చెప్పేటప్పుడుకాని, తనతో సరదాగా మాట్లాడేటప్పుడు గాని అతని కదలికల్లో యేలాంటి ప్రత్యేకతా అవుపించదు. అమ్మనెలా చూస్తాడో, తన్నూ అంతే! తన అందచందాలు అతన్ని ఆకర్షించినట్లు మచ్చుకు వూహించేందుకు కూడ వీలుకాదు. ఎలా? రామలక్ష్మి రోజుల తరబడి అలానే ఆలోచిస్తోంది. విజయరాఘవుల మీది తనప్రేమ యిలా మనసులోనే హరించిపోవలసి వుందేమో! అని ఆమె బాధపడేది. ధైర్యంచేసి విజయరాఘవుల వద్దకాని కనీసం తనతల్లి దగ్గర గాని, ఆప్రస్తావన తెచ్చే సాహసం ఆమెకు లేదు.

ఒకరోజు రాత్రి భోంచేస్తూ "అమ్మా! రేపు పులివెందులకు వెళ్తున్నాను. సుబ్బారావని నా మిత్రుడొక డక్కడ హైస్కూల్లో టీచర్‌గా వున్నాడు. కుర్రాడు బుద్ధిమంతుడు. సంస్కారభావాలు కలవాడు. కానుకలు, కట్నం అవసరం లేదు కూడ. ఎల్లుండి అతన్ని వెంటబెట్టుకొని వస్తాను. సీతను చూస్తే ....యిద్దరికి నచ్చితే తర్వాత వివాహముహూర్తం బెట్టుకుందాం!" అని సావిత్రమ్మతో అని ప్రక్కనే తలవంచుకొని భోజనం తట్టు ముందు కూర్చున్న రామలక్ష్మితో "ఏం! సీతా! వివాహమయిన తర్వాత మమ్మల్ని మరచిపోవుగదూ! అని కలకలానవ్వాడు విజయరాఘవులు. సావిత్రమ్మ కళ్లంట ఆనంద బాష్పాలు రాలాయి. కాని .... రామలక్ష్మిమాత్రం తలయెత్తయినా చూల్లేదు. మరి కొన్నిక్షణాల్లోనే అన్నం మధ్యలోనే కంచంలో చెయ్యికడుక్కొని విసురుగా గదిలోకి వెళ్లిపోయింది. సావిత్రమ్మ, విజయరాఘవులు ఆశ్చర్యభరితులయ్యారు. ఒకరివేపొకరు చూచుకున్నారు.

ఆదినమే, అర్ధరాత్రయి వుంటుంది. గదిలో ఒంటరిగా పడుకొని విజయరాఘవులేదోపుస్తకం చదువుకుంటున్నాడు. వీధుల్లో కలకలంకూడ ఆగిపోయింది. ప్రకృతంతా గంభీర ప్రశాంతిని వరించినట్లుంది. పుస్తకంలో పూర్తిగా లీనమయిపోయిన విజయరాఘవులు వులిక్కిపడ్డాడు. బరువుగా వినిపిస్తున్న వుచ్ఛ్వాసనిశ్వాసాలు, మధ్య మధ్య వెక్కిళ్లు వినిపించినట్లయింది. ఆశ్చర్యపడ్డ అతడు పుస్తకం మంచంమీద పడేసి తన గదితలుపు వేపుకు నడిచాడు. తలుపు చాటున యింతసేపటినుంచో నిలుచునివున్న రామలక్ష్మి అతని రాకను గమనించి వెనుదిరిగిపోతోంది.

అర్ధరాత్రి సమయంలో వేళకానివేళ రామలక్ష్మి తన గది వద్దకు రావటం, తనులేచిరావటం గమనించి వెళ్లిపోబోతూ వుండటం, రాత్రి భోజనాల ముందు వివాహ ప్రస్తావనా సమయంలో ఆమె ప్రవర్తన అన్నీకలిపి ఆలోచించి రెండు క్షణాల్లో ఒక నిర్ణయానికి వచ్చిన విజయరాఘ


రాంతీర్థ బ్రాహ్మీ నూనె

(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు



చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి, కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్ర పట్టించును.

యోగాసన చార్టు

సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.

పోస్టేజితో ధర రు. 3/— లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రం

దాదర్, బొంబాయి 14.

వులు "సీతా! సీతా!" అని పిలిచాడు. తలవంచుకొని వెళ్లిపోతున్న రామలక్ష్మి అతడు రెండోసారి పిలవటం విని ఆగింది. "సీతా! ఇటు రా!" అన్నాడు. విజయరాఘవులు తిరిగి తనగదిలోకి అడుగులు వేస్తూ.

ఆమె వెనుదిరిగి అతన్ని అనుసరించింది. హరికేన్ లాంతర్ వెలుతుర్లో ఆమె కళ్లు యెర్రగా మెరుస్తున్నవి. ఎంతోసేపు యేడ్చిన దానిలా అవుపిస్తోంది. విజయరాఘవులు తను మంచంమీద కూర్చుంటూ కుర్చీమీది లాంపు తీసి క్రిందబెట్టి "కూర్చో సీతా! ఏమిటి నీ బాలకం! పిచ్చిదానా! యేదైనావుంటే సూటిగా చెప్పు. ఎందుకింతగా బాధపడతావ్!" లాలనగా అడిగాడు.

రామలక్ష్మి కూర్చోలేదు. అంతవరకు మవునంగా దుఃఖించినందువల్ల నోరు తెరచేసరికల్లా అణగిపోయివున్న దుఃఖప్రవాహం కట్టలు తెంచుకొని ప్రవహించినట్లయింది. వెక్కివెక్కి యేడ్చింది. విజయరాఘవులు ఆమె ప్రవర్తనకు విభ్రాంతుడవుతూ లేచి నిలుచుని సున్నితంగా ఆమె చేయి పట్టుకొని "ఎందుకమ్మా! అలా బాధపడతావ్! నాకు చెప్పవూ!" అన్నాడు ఆమెని కుర్చీమీద బలవంతాన కూర్చోబెడుతూ.

"నేను మీకంత బరువయ్యానా? నన్ను వదిలించుకొనేందుకు మీరింతలా ఆత్రుతపడుతున్నారు?" రామలక్ష్మి కన్నీరు నిండిన గొంతుకతో గద్గదంగా అడిగింది విజయరాఘవుల్ని.

ఆమె మాటల్లోని అర్థాన్ని, ఆమాటల వెనుక దాగియుండే అంతరార్థాన్ని గ్రహించలేని విజయరాఘవులు ఆశ్చర్యపోతూ "నీవు భారమనా? అమ్మ నీడే ఆత్రుత చూస్తున్నావు గదూ!" అన్నాడు.

రామలక్ష్మి ధైర్యం తెచ్చుకున్న దానిలా తన మనసులోని భావాల్ని గబగబా యిలా బయట పెట్టింది. "మొదటిసారిగా మిమ్మల్ని చూచిన నాడే నాహృదయం మీకర్పితమైంది. మరో పురుషుని భార్యగా యీజీవితం యేపరిస్థితుల్లోనూ సాగదు! మీకిష్టం గాకపోతే యింతగా నాకోసం త్యాగం చేసిన మీరు నన్ను టీచర్ ట్రైనింగులో చేర్పించండి. జీవితాంతం వివాహ ప్రసక్తి లేకుండా మాస్టర్ గిరి చేసుకుంటూ మిమ్మల్ని మననం చేసుకుంటూ వుంటాను." ఆమాటలన్ని రామలక్ష్మి మరో క్షణమైనా అక్కడ నిలుచోకుండా విజయరాఘవులు "సీతా! సీతా!" అంటున్నా వినిపించుకోకుండా తనతల్లి పడుకున్న తన మంచం వైపుకు వెళ్లిపోయింది!

11

ఆ శేషరాత్రంతా విజయరాఘవులు ఆలోచనలతోనే కాలం గడిపివేశాడు. తన కర్తవ్యమేమిటి? సీత అంత దృఢంగా తన అభిప్రాయాన్ని తెల్పిపోయింది. ఆలోచిస్తోంటే తనకుకూడ యిప్పుడవగతమవుతోంది. సీతయెడ తన ప్రవర్తన కూడ ఆమె తనమీద మరులు పెంచుకొనేందుకు తోడ్పడిందేమోనని! తనేనాడు సూటిగా ఆమెని తన యిల్లాలుగా చేసుకోవాలనే వూహతో ఆలోచించకపోయినా అజ్ఞాతంగా తన మనసులో కూడ ఆభావం వున్నందువల్లనేనేమో ఒకటి రెండుసార్లు తనే సీతనెందుకు వివాహమాడరాదు అని అనుకున్నాడు కూడ. కాని వెంటనే ఆ అభిప్రాయాన్ని ఖండించుకొని తన మనసునుమళ్లించుకున్నాడు. ఆకుటుంబానికి సహాయపడాలని తను నిర్ణయం చేసుకుంది కేవలం జాలిచేతను, కఠోర సమాజపు వాడికోరల్లోపడి వారి జీవితాలు దుఃఖభరమవుతవనే ఆలోచనతోను మాత్రమేకాని, మరే స్వార్థాన్ని మనసులో పెట్టుకొని కాదు. సీతను తనే వివాహమాడకోరితే యిన్నినాళ్ల తన ప్రవర్తన కలుషితమవుతుందని, ఆతల్లీ బిడ్డలే కాక లోకమంతా కూడ తను యీ ఆశయాన్ని లక్ష్యించే వారిని చేరదీశానని అనుకుంటారని జడిసి ఆ ఆలోచన దూరం చేసుకున్నాడు. కాని .... యిప్పుడు సీత ఆలోచన తన భావాన్నే అనుకరించింది. తనకు ఆత్మవిశ్వాసం వుంది. ఆ కుటుంబంలోని యిద్దరు తనభావాన్ని శంకించరిప్పుడు, పోతే, లోకం మాట! లోకానికి మూకుడుమూసే నాథుడెవరు? ఎవరెలా అనుకుంటే తనకేం! రేపే సావిత్రమ్మతో యీవిషయం మాట్లాడి తేల్చుకోవాలని నిర్ణయానికొచ్చాడ తను.

మరునాడు సావిత్రమ్మ విజయరాఘవులు వివరించిన విషయాన్ని విని యెంతో ఆనందించింది. ఆమె ఆనందోద్వేగాన్ని ఆపుకుంటూ "నాయనా! నేనెన్నోసార్లు యిలా సంభవిస్తే యెంత బాగుంటుందో అని మనసులోనే అనుకున్నాను. అంతకంటేనా? జీవితంలో నేను కోరదగింది మరేమీలేదు." అన్నది.

తర్వాత ఒకనెలరోజుల్లోనే రామలక్ష్మివిజయరాఘవులకి నిరాడంబరంగావివాహం జరిగిపోయింది.

రామలక్ష్మిని విజయరాఘవులు ట్రైనింగు స్కూల్లో చేర్పించాడు. రెండేళ్లు ఎంతో త్వరగా గడచిపోయినట్లయింది. సెకండ్రీ గ్రేడ్ పాసయిన రామలక్ష్మికి టవునులోనే గర్ల్సు హైస్కూల్లో టీచర్ పనికూడ సులభంగా దొరికింది.

• • •

మొట్టమొదటి నెలజీతం తీసుకొని వచ్చిన రోజు రామలక్ష్మికి తన గతజీవితమంతా గుర్తుకొచ్చి విజయరాఘవుల ముందు తన కృతజ్ఞతను వెల్లడించింది.

సావిత్రమ్మకూడ అంతవరకు కష్టభూయిష్టమైన తన గతజీవితాన్ని నెమరువేసుకొంది.

ఆరాత్రి రామలక్ష్మితో మరోసారి అన్నాడు విజయరాఘవులు "నామీద నీకుండవలసింది, ప్రేమేగాని కృతజ్ఞత గాదు. విశ్వాసం గాదు, ఆప్యాయత సీతా!"

రామలక్ష్మి తన భర్త గుండెల్లో తలదాచుకొని అతని విశాలహృదయానికి మురిసిపోయింది.

★

# వేంకటేశ ప్రపత్తి

సామవేదం జానకిరామశర్మ

౨౨

పద్మలోచనః పద్మహస్తః కృ
పానిధేః పరమేశ్వరాః
పద్మపాదః మనోహరాంగా ।
పాహి, నను సర్వేశ్వరా

౨౩

పక్షివాహన । భక్తపాలన ।
పాపహర । దామోదరా ।
రాక్షసాంతక । వేంకటేశ్వరః
రక్షసేయు కృపాపరా ।

౨౪

కుందకుట్మలదంత । హరి । వై
కుంఠవాస । మహామతే ।
నందితాఖిల భక్తలోక । ప్ర
ణామ శతము రమాపతే ।

౨౫

వేంకటేశ్వర । తలతునిను యమ
కింకరుల భయముందునే ।
సంకటమ్ములుతొలగ నీ దయ
చాల గల్గక యుండునే ।

౨౬

వేంకటేశ్వరః నీదు నామము
వినినయంతనే దూరమై
శంకలేలా । పాపజాలము
సాగునిలువగ భారమై

౨౭

ధనము ధాన్యము లీయుమని నే
మనవిసేయనొకింతయున్
వినుము మోక్షమొసంగు మవినే
వినుతి చేసెద నెంతయున్ ।

౨౮

కామితారములొసగు నీ విల
కలుగ నన్యుల వేడుటల్
ఏమిపల్కుదు? కల్పవృక్షము
వెతిగి, పొదకై పోవుటల్ ।